

విద్యను మించిన సంపద లేదు..

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన డిప్యూటీ సిఎం


విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న డిప్యూటీ సిఎం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: విద్యను మించిన సంపద లేదని, అటువంటి విద్యను ప్రతి పేద విద్యార్థికి అందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర ఎక్సైజ్ శాఖామాత్యులు నారాయణస్వామి పేర్కొన్నారు.
బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా 8వ తరగతి విద్యార్థులకు, టీచర్లకు ఉచితంగా ట్యాబ్‌లను పంపిణీ చేసే కార్యక్రమాన్ని బాపట్ల జిల్లా చుందూరు మండలం యడ్లపల్లిలో లాంఛనంగా ప్రారంభించారు. జిల్లాస్థాయి కార్యక్రమం బివిఎస్.కన్నన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పండుగ వాతావరణంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రితో పాటు జెడ్పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, కలెక్టర్ యం. హరినారాయణన్, చిత్తూరు ఎంఎల్‌ఏ ఆరణి శ్రీనివాసులు, చిత్తూరు నగర మేయర్ ఆముద పాల్గొన్నారు. వర్చువల్ విధానంలో ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంను విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వీక్షించారు.
ఈసమావేశంలో ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ పేదల తలరాతను మార్చే శక్తి విద్యకు ఉందని, నిరుపేద విద్యార్థులకు సైతం నాణ్యమైన విద్యను అందించడంలో ముఖ్యమంత్రి విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. ఇందులో భాగంగా దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల 8వ తరగతికి చెందిన 4,59,564 మంది విద్యార్థులకు, 59,176 మంది టీచర్లకు రూ.1,466 కోట్ల ఖర్చుతో బైజూస్ కంటెంట్‌తో కూడిన 5,18,740 ట్యాబ్‌లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.
ఈకార్యక్రమం వారం రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి ఒక మేనమామగా బడుగు,బలహీన వర్గాలకు చెందిన పిల్లలు ఐశ్వర్యవంతులతో సమానంగా విద్యను అభ్యసించి ప్రపంచం వ్యాప్తంగా రాణించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, విద్యార్థులు దీని దష్టిలో ఉంచుకుని బాగా చదవాలని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యావిధానంలో అనేక మార్పులు తీసుకురావడంతో పాటు విద్యార్థుల సంక్షేమాన్ని పరిగణలోకి తీసుకుని ముఖ్యమంత్రి అనేక కార్యక్రమాలను తీసుకువచ్చారని తెలిపారు. పాఠశాల ప్రాంగణం నుంచి విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం మెనూ వరకు ప్రతి అంశాన్ని చాలా క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన సూచనలు చేస్తూ ముందుకు తీసుకు వెళుతున్నారని తెలిపారు. డీఈఓ విజయేంద్రరావు మాట్లాడుతూ పాఠశాల విద్యలో మరో విప్లవాత్మక కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని, ప్రభుత్వ స్కూల్‌లలో పాఠ్యాంశాల బోధనలో మరో కొత్తశకం ఆరంభం కానున్నదని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రపంచ పౌరులుగా తీర్చి దిద్దేలా అడుగులు వేస్తున్నాడని తెలిపారు.
కార్యక్రమంలో జెడ్పి వైస్‌చైర్మన్ రమ్య, నగర ఉపమేయర్ రాజేష్ కుమార్‌రెడ్డి, టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ రామ్‌గణేష్, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రాహుల్‌రాజారెడ్డి, సమగ్ర శిక్షా అడిషనల్ కో-ఆర్డినేటర్ వెంకటరమణా రెడ్డి, చిత్తూరు డీవైఈఓ చంద్రశేఖర్, కార్పొరేటర్‌లు, జెడ్‌పిటిసిలు, సమగ్రశిక్షా సిఎంఓ గుణశేఖర్‌రెడ్డి, ఐఈ కో-ఆర్డినేటర్ ప్రభాకర్ వర్మ, ఏఎల్ఎస్ కో-ఆర్డినేటర్ అజయ్ కుమార్ రెడ్డి, ఎంఈఓ సెల్వరాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ విప్లవానికి శ్రీకారం
ఎమ్మెల్యే వెంకటే గౌడ

పలమనేరు: ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ విప్లవానికి శ్రీకారం చుట్టామని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేష్ గౌడ తెలిపారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారిని లీలారాణి ఆధ్వర్యంలో ట్యాబులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ఏటా ప్రతి సంవత్సరం 8వ తరగతిలోకి అడుగుపెట్టే ప్రతీ విద్యార్థికి ట్యాబ్‌లను అందించే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ట్యాబ్‌లో బైజూస్ కంటెంట్ ఉంటుండంతో ఇంగ్లీష్, తెలుగు సహా 8 భాషల్లో పాఠాలు వినవచ్చన్నారు. నెట్‌తో అవసరం లేకుండా ట్యాబ్‌లో కంటెంట్‌ను చూడవచ్చని వెల్లడించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర మురళీకష్ణ, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చాన్మకమాల్ పాల్గొన్నారు.
పెద్దపంజాణి: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు డిజిటల్ విద్యావిధానంలో బోధనకు అవసరమైన ట్యాబ్‌లను అందిస్తున్నామని ఎమ్మెల్యే వెంకటేగౌడ తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు, ఎంపీపీ రెడ్డప్ప, జెడ్పిటిసి సుష్మా కీర్తి, మండల కన్వీనర్ బాగారెడ్డి పాల్గొన్నారు.

స్కీం వర్కర్లపై వేధింపులు మానుకోవాలి

సిఐటియు మహాసభల్లో తీర్మానం


చిత్తూరు జిల్లా సిఐటియు నూతన కమిటీ


పి.చైతన్య అధ్యక్షుడు | కె.సురేంద్రన్ ప్రధాన కార్యదర్శి | ఓహెచ్.సుజని కోశాధికారి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు జిల్లా సిఐటియు 8వ జిల్లా మహాసభలు రెండు రోజులు పాటు చిత్తూరులో రెవెన్యూ భవన్లో ఘనంగా జరిగాయి. రెండవ రోజు జరిగిన మహాసభల్లో అధ్యక్షులు సిఐటియు జిల్లా అధ్యక్షులు వాడ గంగరాజు, ఉపాధ్యక్షులు గిరిధర్ గుప్తా, సజనలు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పి.చైతన్య గత మూడు సంవత్సరాల కాలంలో జరిగిన కార్యక్రమాలు నివేదికను ప్రవేశపెట్టారు. ఈ నివేదికపై జిల్లా వ్యాప్తంగా వచ్చిన ప్రతినిధులు చర్చలు జరిపి మూడు సంవత్సరాల్లో జిల్లాల్లో కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు చేయడం జరిగిందని తెలిపారు. పోరాటాలు చేస్తున్నప్పటికీ స్కీం వర్కర్లపై రాజకీయ వేధింపులు తీవ్రమవుతున్నాయని, పోరాడే కార్మికులపై ఉక్కుపాదంతో అనుచడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. ఆ సమస్యలపై ఆందోళన చేయడానికి పిలుపునిస్తే ముందస్తుగానే పోలీసులతో అరెస్టులు చేయించడం నోటీసులు ఇవ్వడం దారుణం అన్నారు.
ఈ మహాసభల్లో ప్రధానమైన ఐదు రకాల సమస్యలపై తీర్మానాలు చేయడం జరిగింది. స్కీంవర్కర్లపై వేధింపులు మానుకొని వేతనాలు పెంచాలని, పవర్ లూం కార్మికులకు పెంచిన వేతనాలు అమలు చేయాలని, ఉపాధి కల్పించే పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, చింతపండు కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని, గార్మెంట్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని తీర్మానాలు చేయడం జరిగింది. భవిష్యత్తులో మూడు సంవత్సరాల కాలంలో సమస్యలపై సీఐటీయూ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నడపాలన్నారు. సిఐటియును బలోపేతం చేయాలని మహాసభ పిలుపునిచ్చింది. ఈమహాసభలకు రెండు రోజులు రాష్ట్ర నాయకులు పరిశీలకులుగా అజయ్ కుమార్, కందారపు మురళిలు హాజరయ్యారు. అనంతరం నూతన కమిటీ నూతన కమిటీ ఎన్నికైంది.

సిఐటియు నూతన కమిటీ
జిల్లా అధ్యక్షులుగా పి.చైతన్య, ప్రధాన కార్యదర్శి కె.సురేంద్రన్, కోశాధికారి ఓహెచ్ సుజని, ఉపాధ్యక్షులు వాడ గంగరాజు, గిరిధర్ గుప్తా, గంగ, కార్యదర్శులు షకీలా, జ్యోతి, గోవిందరాజులతోపాటు 31 మంది కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

కారుణ్య నియామకం కింద 13 ఉద్యోగాలు



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తల్లిదండ్రులు ఇచ్చిన స్ఫూర్తితో చదివిన చదువుకు గౌరవం కల్పించేలా వచ్చిన వారి పట్ల గౌరవంతో వ్యవహరిస్తూ న్యాయం చేయాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అన్నారు. ప్రజారవాణా సంస్థలో పనిచేస్తూ వివిధ కారణాల వల్ల మరణించిన వారీ కుటుంబ సభ్యులకు 13 మందిని వివిధశాఖలకు కేటాయిస్తూ ఉత్తర్వులు అందచేశారు. ఈ సందర్భంగా జడ్పీచైర్మన్ మాట్లాడుతూ వివిధ కారణాలతో మరణించిన ప్రజారవాణా సంస్థకు చెందిన వారి కుటుంబ సభ్యులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వివిధ శాఖలలో ఉద్యోగాలు కల్పించడం హర్షణీయమని అన్నారు. కలెక్టర్ ఎం.హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, డిఆర్ఒ ఎన్.రాజశేఖర్, జిల్లా ప్రజారవాణా సంస్థ అధికారి జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

రేషన్ డీలర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి


ఎమ్మెల్యేకు వినతి పత్రం అందిస్తున్న మండల డీలర్లు గంగవరం

ప్రజాశక్తి- గంగవరం: రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలని మండల రేషన్ డీలర్ అధ్యక్షులు వినోద్ అన్నారు. బుధవారం పలమనేరు శాసనసభ్యులు వెంకటే గౌడ్‌ను కలసి డీలర్ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందించారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న డీలర్ల బకాయిలను విడుదల చేయాలని, రేషన్ డిపోలో ఉచితంగా బియ్యం దిగుమతి చేస్తామని గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను అమలు చేయాలని కోరారు. అలాగే కరోనాతో మరణించిన డీలర్ కుటుంబాలను ఆదుకోవాలని ఎమ్మెల్యేకు తెలియజేశారు. డీలర్ల సమస్యలను ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కషి చేస్తానని మండల డీలర్లకు హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు వినోద్, నాయకులు రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారమే రీసర్వే లక్ష్యం : కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రీసర్వే కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని రెవెన్యూ సమస్యలను శాశ్వతంగా తొలగించి, భూహక్కు పత్రాలను ఇవ్వాలని కలెక్టర్ ఎం. హరినారాయణన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 100 సంవత్సరాల తర్వాత జరుగుతున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాలతో పాటు వ్యవసాయ గ్రామకంఠం స్థిరాస్తులపై జరుగుతున్న రీసర్వేపై ఆర్‌డిఓలు, డిఐలు, తహశీల్దార్లు, సర్వేయర్లు, పాల్గొంటున్న ఇతర సిబ్బందికి శిక్షణ కార్యక్రమం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదట ఎఫ్‌పిఒఎల్ఆర్ చేయాలని, క్షేత్రస్థాయిలో పర్యటించి చేయాలన్నారు. డ్రోన్‌సర్వే దాదాపుగా జిల్లాలో 90 శాతం మేరకు పూర్తి అయిందని జిటి కార్యక్రమం చేపట్టక ముందే ఒఆర్‌ఐలు వచ్చిన తర్వాత క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వ భూములను, గ్రామకంఠంలను గుర్తించి సర్వే రాళ్ళను గుర్తించాలని అన్నారు. ఉన్న విస్తీర్ణం కొద్ది కావాల్సిన సిబ్బందిని తీసుకొని గ్రౌండ్ ట్రూ తింగ్ ప్రక్రియను సజావుగా చేపట్టి ఆరోజు కారోజు క్యుజిఎస్ పూర్తిచేయాలన్నారు. ఈ ప్రక్రియ పూర్తి చేయడం ద్వారా ఏమైనా అభ్యంతరాలు వస్తే పరిష్కరించి 9(2)నోటీస్ ఇవ్వాలని, ఈ నోటీస్‌లు తప్పనిసరిగా భూపట్టాదారునికి అందించి రిసిప్ట్ తీసుకోవాలి. అనంతరం 13నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. మతిచెందిన వారి తరపున ఎవరైనా క్లైమ్ చేయడం వారికి వున్న అర్హత ద్వారా పరిష్కారం చేయాలన్నారు. ఎపుడైతే రీసర్వే కార్యక్రమం మొదలవుతుందో అప్పుడే భూయజమానికి సంబంధించిన వివరాలు తీసుకొని ఉంచుకొని ఫైనల్ ఆర్‌ఒఆర్‌తోపాటు పొందుపరచాలన్నారు. క్లరికల్ వెరిఫికేషన్ ఉండని, అత్యంత జాగ్రత్తగా వివరాలు పంపాలని, భూహక్కు పత్రాలు ప్రింట్ అయి వచ్చిన తర్వాత ఈకేవైసీ చేసి పత్రాలను హక్కుదారులకు అందించాలన్నారు. ఈ సందర్భంగా వివిధ రెవెన్యూ సిబ్బంది అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, డిఆర్ఒ ఎన్.రాజశేఖర్ పాల్గొన్నారు.


శిక్షణా తరగతులను ప్రారంభిస్తున్న కలెక్టర్

ఆక్రమణలు మొదటి దశలోనే గుర్తించాలి


టౌన్ ప్లానింగ్ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న నగర కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగర పరిధిలో జరిగే నిర్మాణాలకు సంబంధించి అతిక్రమణలు, ఆక్రమణలను మొదటి దశలోనే గుర్తించాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ, పట్టణ ప్రణాళిక విభాగం, ప్రాంతీయ ఉపసంచాలకులు దేవికుమారిలు తెలిపారు. బుధవారం ఉదయం పట్టణ ప్రణాళిక విభాగం, ప్రాంతీయ ఉపసంచాలకులు దేవి కుమారి, కమిషనర్ అరుణతో కలిసి ప్రణాళిక విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. భవన నిర్మాణాల సమయంలో నిబంధనలు కచ్చితంగా పాటించేలా చూడాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి, అనుమతించిన ప్లాన్ ప్రకారమే నిర్మాణాలు జరిగేలా నిఘా పెట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పట్టణ ప్రణాళిక విభాగం, ప్రాంతీయ ఉపసంచాలకులు ప్రణాళిక విభాగం అధికారులు, వార్డు ప్రణాళిక కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. వార్డు కార్యదర్శులు వారి వార్డు పరిధిలో జరిగే ప్రతి నిర్మాణాన్ని రోజువారీగా తనిఖీ చేయాలని, అతిక్రమణాలను సకాలంలో గుర్తించి ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్లోసైన్ బోర్డుల పన్నులు పక్కాగా వసూలు చేయాలని ఆదేశించారు. అనంతరం నగరంలో పలు ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏసీపీ రామకష్ణుడు, టీపీవోలు మురళీకష్ణ, జాకీరా, టీపీఎస్ శారద, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

సైన్సు విద్యార్థుల భవిష్యత్‌కు ముఖ్యం

న్యూయార్క్ స్కూల్ వైస్ ఛైర్మెన్ శ్రీధర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: విద్యార్థులు సైన్సు పట్ల మక్కువ పెంచుకోవడం వలన వారి భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందని న్యూయార్క్ స్కూల్ వైఎస్ ఛైర్మెన్ శ్రీధర్ తెలిపారు. స్థానిక మోర్ధాన్‌పల్లి వద్ద ఉన్న న్యూయార్క్ స్కూల్‌లో రెండు రోజుల పాటు విద్యార్థులకు సైన్సు ప్రయోగాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో న్యూయార్క్ స్కూల్ విద్యార్థులు తయారు చేసిన సైన్సు ప్రయోగాలను ప్రదర్శించారు. చిత్తూరు పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొని సైన్సు ప్రయోగాలను తిలకించారు. ఈ సందర్భంగా న్యూయార్క్ స్కూల్ వైస్‌ఛైర్మెన్ శ్రీధర్ మాట్లాడుతూ తమ పాఠశాల్లో రెండు రోజుల పాటు ఏర్పాటు చేసిన సైన్సు ఎగ్జిబిషన్‌ను పెద్దసంఖ్యలో విద్యార్థులు తిలకించి జయప్రదం చేయాలని కోరారు. విద్యార్థులకు సైన్సు పట్ల అవగాహన పెంచేలా రోబోటేక్, సైన్సు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామన్నారు. తమ పాఠశాల విద్యార్థులు తయారు చేసిన సైన్సు ప్రయోగాలు ఎంతగానో ఆకట్టుకునేలా ఉన్నట్లు చెప్పారు. దాదాపు 40 రోబోటెక్, సైన్సుకు సంబంధించిన ప్రయోగాలను ప్రదర్శనలో ఉంచిన్నట్లు తెలిపారు.


సైన్సు ప్రయోగాలను తిలకిస్తూ విద్యార్థులను అభినందిస్తున్న వైస్ ఛైర్మెన్ శ్రీధర్

విద్యుత్ స్తంభాన్ని ధ్వంసం చేసిన ఏనుగులు



ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి : మండలంలోని మేకల నాగిరెడ్డిపల్లె- నెల్లిపట్ల జాతీయ రహదారిలో ఉన్న 11 కెవి విద్యుత్ స్తంభాన్ని ఐదు ఏనుగులు రహదారిని దాటుతూ ధ్వంసం చేసినట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఏఇ హేమ చంద్రుడు వెంటనే స్పందించి లైన్మెన్ గోవిందు సంప్రదించి ట్రాక్టర్ సహాయంతో ధ్వంసమైన విద్యుత్ స్తంభం స్థలంలో నూతన స్తంభం ఏర్పాటు చేశారు. ధర్మపురి సర్పంచ్ బాలకష్ణ, నెల్లిపట్ల సర్పంచ్ చిన్న బుడ్డమ్మ శామప్ప విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జగన్ పుట్టినరోజున పలు సేవా కార్యక్రమాలు


చిత్తూరులో..

ప్రజాశక్తి -చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహ్మన్‌రెడ్డి 50వ పుట్టిన రోజును పురస్కరించుకొని చిత్తూరులో వైసిపి నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఎపిఎస్ఆర్‌టిసి వైఎస్ ఛైర్మెన్ విజయానందరెడ్డి నేతృత్వంలో స్థానిక బివిరెడ్డి కాలనీలోని తన నివాసం వద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు. నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఎంఎల్‌ఏ ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. సంతపేటలో భూపేష్ నాయకత్వంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మొదలియార్ సంఘం కార్పొరేషన్ ఛైర్మెన్ బుల్లెట్ సురేష్ నేతృత్వంలో తపోవనం, ఎంఎస్ఆర్ సర్కుల్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు చిత్తూరులో ఘనంగా నిర్వహించారు. ఏపి ముదలియార్ కార్పొరేషన్ ఛైర్మెన్ బుల్లెట్ సురేష్ ఆధ్వర్యంలో నగరంలోని తపోవనం సేవాశ్రమం, వద్ధాశ్రమంలోని పిల్లలు, వద్ధులు వద్ద కేక్‌కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎంఎస్ఆర్ కూడలిలో అన్నదాన కార్యక్రమానికి చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా పాల్గొని అన్నదానం చేశారు.

గంగవరం: మండలంలోని వాణి మరియు మధు కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి 50వ పుట్టినరోజు సందర్భంగా కళాశాల ఆవరణలో, ప్రభుత్వ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్టు కళాశాల యాజమాన్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎనిమిది వందల మొక్కలు విద్యార్థులచే నాటినట్లు దినేష్ రెడ్డి తెలియజేశారు.
విజయపురం: సీఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదినాన్ని మంత్రి ఆర్కే రోజా సోదరుడు రాంప్రసాద్ రెడ్డి బుధవారం కేక్‌కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. పిహెచ్‌సిలోని గర్భవతులకు పండ్లు, స్వీటు కేకు బ్రెడ్ అందజేశారు. కోసలనగరంలో కుమారస్వామి రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి అన్నదానం చేశారు.
పెద్దపంజాణి: ఎంపీపీ రెడ్డప్ప, జడ్పిటిసి సుష్మ భాగారెడ్డి ఆధ్వర్యంలో సిఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను కేక్‌కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు.


కార్వేటినగరంలో..

రొంపిచెర్ల: సీఎం పుట్టినరోజును సందర్భంగా రొంపిచెర్ల ప్రభుత్వ పాఠశాలలో క్రీడాపోటీలు నిర్వహించారు. క్రీడపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి బహుమతులను బుధవారం పంపిణీ చేశారు. మండలం కేంద్రంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జడ్పిటిసి రెడ్డిశ్వర్ రెడ్డి, సింగల్ విండూ అధ్యక్షుడు దేవులపల్లి హరినాథ్ రెడ్డి, సర్పంచ్ ఇబ్రహీం ఖాన్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.
ఎస్ఆర్‌పురం: జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా స్థానిక పిహెచ్‌సిలో 40మంది రక్తదానం శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. కొత్తపల్లిమిట్టలో డిసిసిబి జిల్లా డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. అలాగే వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు


పలమనేరులో..

రామకుప్పం: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్సీ భరత్ నాయకులతో కలిసి భారీకేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఎంపీపీ సుబ్రహ్మణ్యం, జడ్పిటిసి నితిన్, మండల వైసీపీ కన్వీనర్ బాబు రెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, ఆరేళ్ళ జయప్ప పాల్గొన్నారు.
పాలసముద్రం: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను బుధవారం వైఎస్‌ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్.శివరాజు, మండల అధ్యక్షులు తులసి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచారు. నాయకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా 50మంది రక్తదానం చేశారు. అలాగే గ్రీన్‌అంబాసిడర్లకు దుస్తులు పంపిణీ చేశారు.

యాదమరి: బుధవారం జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ బి.ధనుంజయ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం పుట్టినరోజు సందర్భంగా భారీ కేకును వైసిపి నాయకులు, కార్యకర్తలు మధ్య కట్ చేశారు. అనంతరం వద్ధులకు పేదలకు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు సురేష్ బాబు, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.
బైరెడ్డిపల్లి: మండలంలో డిసిసిబి బ్యాంకు చైర్‌పర్సన్ ఎం. రెడ్డమ్మ కృష్ణమూర్తి, జిల్లా ఎంపీపీల అధ్యక్షులు ఏ.రెడ్డప్ప ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని నెల్లిపట్ల పంచాయతీలో వైస్ఎంపీపీ రూపా జైకుమార్, ఆలపల్లిలో వైస్ 2 నారాయణస్వామి, ఎంపీడీవో కార్యాలయంలో భారీ కేకును కట్ చేసి పంచిపెట్టారు.
కార్వేటినగరం: గాండ్లమిట్ట కూడలిలో ఎంపీపీ లతబాలాజీ, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి కుమార్తె మహిళా నాయకురాలు కపాలక్ష్మి, మండల పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో సర్పంచ్లు, ఎంపీటీసీలు, కార్యకర్తలతో కలసి ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను నిర్వహించారు.


సోమలలో..

సోమల: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా వల్లిగట్ల సర్పంచ్ సౌజన్య, ఎంపీటీసీ కళ్యాణి, కందూరు సర్పంచ్ బాష మసూద్, ఎంపీపీ ఈశ్వరయ్య, పొదలకంటపల్లి ఎంపీటీసీ నాగభూషణం రెడ్డి, సర్పంచ్ జయరాం, ఎంపీడీఓ నాగరాజు భారీకేక్‌ను కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. అనంతరం పలు ఆసుపత్రులలో రోగులకు పండ్లు బ్రెడ్ పంచిపెట్టారు. సదుం బస్టాండ్ కూడలిలో జడ్పిటిసి సోమశేఖర్ రెడ్డి ఎంపీపీ మల్లప్ప సర్పంచ్ ఉషారాణి ఆధ్వర్యంలో, బూరగమంద ఎంపిటిసి మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించారు.
పులిచెర్ల: బుధవారం సీఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ మురళీధర్, ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి నాయకులకు, అభిమానులకు పంచి పెట్టారు.
వెదురుకుప్పం: జడ్పిటిసి సుకుమార్, మాజీ జెడ్పిటిసి సభ్యులు బండి గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పేట ధనంజయ రెడ్డి, కోఆప్షన్ నెంబర్ వెంకటేశులు ముఖ్యమంత్రి జన్మదిన వేడుకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం కుమార్తె కపాలక్ష్మి, వ్యక్తిగత కార్యదర్శి సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు.
బంగారుపాల్యం: బుధవారం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకల కార్యక్రమం జడ్పీ మాజీచైర్మన్ కుమార్ రాజా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు ఆర్వో వాటర్ కేంద్రాన్ని ప్రారంభించారు. నాలుగు రోడ్ల కూడలి వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి భారీ కేకును కట్ చేశారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది.


రామకుప్పంలో..

జాగ్రత్తలు పాటిస్తూ.. ఆరోగ్యాన్ని కాపాడుకుందాం..

పిల్లలు, వృద్ధులు వేడి ఆహారమే తీసుకోండి : డాక్టర్ సురేఖ



ప్రజాశక్తి- వెదురుకుప్పం: సరైన జాగ్రత్తలు పాటిస్తూ.. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, చలి ఎక్కువగా ఉన్న నేపథ్యంతో పిల్లలు, వృద్ధులు వేడి ఆహారమే తీసుకోవాలని పచ్చికాపల్లం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సురేఖ తెలిపారు. ఆమె బుధవారం ప్రజాశక్తితో మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు ఒక మోస్తారుగా పడటంతో వాతావరణంలో అనుకోని మార్పులు వచ్చాయిని, గాలిలో తేమ శాతం ఎక్కువగా ఉండటం వలన ఉదయం మంచు ప్రభావం కూడా ఎక్కువగా ఉందని తెలిపారు. చల్లి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో చిన్నపిల్లలు, వద్ధులు బయట ఎక్కువగా ఉండకుండా ఇంట్లోనే ఉండటం మంచిదని, సూచించారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని, ఆహారం వేడిగా తీసుకోవాలని, చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అలాగే పిల్లలకు గవర్నమెంట్ ఆసుపత్రి వారు నిర్దేశించిన ప్రకారం వాక్సినేషన్ వేసుకోవాలన్నారు. జ్వరం, జలుబు, దగ్గు ఉంటివి ఉంటే వెంటనే ఆసుపత్రికి వచ్చి వైద్యులను సప్రందించి రక్తపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యక్తిగత శుభ్రతతోపాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు

ప్రజాశక్తి- గంగాధరనెల్లూరు: ప్రాజెక్టు పరిధిలోని రెండు మండలాల్లో ఖాళీలున్న మరోసారి మూడు అంగన్వాడీ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని సిడిపిఓ వినతశ్రీ కోరారు. ఈసందర్భంగా స్థానిక కార్యాలయంలో బుధవారం మాట్లాడుతూ పూతలపట్టు మండలం ఎంజి.పల్లె అంగన్వాడీ టీచర్ పోస్ట్ (ఎస్సీ), పెనుమూరు మండలంలోని కె.గొల్లపల్లె అంగన్వాడీ హెల్పర్ పోస్టు (బీసీ-డి), బండమీదలో అంగన్వాడీ కేంద్రంలో హెల్పర్‌పోస్ట్ (ఓసి)లకు అర్హులైన అభ్యర్థులు నుండి దరఖాస్తులు అందజేయాలని కోరారు. పోస్టులకు దరఖాస్తులు చేసుకునే అభ్యర్థులు పదో తరగతి పాసై ఉండాలని, స్థానికులై వివాహితులుగా ఉండాలన్నారు. వీరి వయసు ఈఏడాది జూలై 1వ తేదీ నాటికి 21 నుంచి 35లోపు వయో పరిమితి ఉండాలన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ ప్రాంతాల్లో అభ్యర్థులకు 21 ఏళు పూర్తికాని వారు ఉన్నట్లయితే అక్కడ 18 ఏళ్లు పూర్తి అయిన వారు దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. అభ్యర్థులు ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు చెందినవారైతే కులం, ఆదాయం సర్టిఫికెట్లను ఆయా మండలాల తహశీల్దార్ కార్యాలయం నుం నుండి పొంది దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు ఈనెల 27వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు గంగాధర నెల్లూరు ప్రాజెక్ట్ కార్యాలయంలో నేరుగా గానీ, పోస్ట్‌ద్వారా గాని దరఖాస్తులు అందేలా చూడాలన్నారు. వివరాలకు గంగాధర నెల్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో సంప్రదించాలని ఆమె కోరారు.

విద్యార్థులు క్రీడలపై దృష్టి సారించాలి



ప్రజాశక్తి- పులిచెర్ల: విద్యార్థులు చదువుతో సమానంగా క్రీడలపై దష్టి సారించాలని ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి తెలిపారు. పులిచెర్ల మండలం కల్లూరు జడ్పీ ఉన్నతపాఠశాలలో సీఎం జగన్ పుట్టినరోజును పురస్కరించుకొని ముందస్తుగా విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బుధవారం హెచ్ఎం పోకల తాతయ్య ఆధ్వర్యంలో ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి చేతులమీదుగా బహుమతుల ప్రధానం చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని, మానసిక ఉల్లాసానికి దోహద పడుతుందన్నారు. గ్రామీణ క్రీడలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆటల పోటీలకు ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నామని తెలిపారు. ఎంఇఓ సిద్ధరామయ్య, హెచ్ఎం పోకల తాతయ్య, సింగనమలై నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పరిశీలకులు వల్లివేడు రాజారెడ్డి (పథ్వీ రెడ్డి), చంద్రశేఖర్ రెడ్డి, నాగరాజ ప్రసాద్, షకూర్, రెడ్డి బాబుల్లా, నటరాజ, మునస్వామి, మహ్మద్ రఫీ, సాజిద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సహకార సంఘంలో బంగారంపై రుణాలు

ప్రజాశక్తి-పెద్దపంజాణి: స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మండల ప్రజలకు బంగారంపై రుణాలను మంజూరు చేస్తామని సంఘ అధ్యక్షులు డి.శంకరప్ప అన్నారు. బుధవారం గోల్డ్‌సేఫ్ రూమ్, బ్యాంక్ కౌంటర్‌ను ఎంపీపీ రెడ్డెప్ప, సంఘఅధ్యక్షులు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా ఇప్పటివరకు వ్యవసాయ రుణాలను మంజూరు చేశామన్నారు. నేటి నుంచి బంగారంపై రుణాలు కూడా విరివిగా అందిస్తామని రైతులు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంఘం సిఈఓ ఎన్.రామరాజు మాట్లాడుతూ సంఘంలో బంగారు ఆభరణాలపై వ్యవసాయ రుణాలపై 7శాతం వ్యవసాయేతర రుణాలు పై10.5 మంజూరు చేస్తామని అన్నారు. మండల జడ్పీటీసీ సుస్మా బాగారెడ్డి, రాష్ట్ర సహకార కేంద్ర బ్యాంక్ ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి రెడ్డప్ప, నాయకులు సహకారశాఖ చిత్తూరు జిల్లా యూనియన్ అధ్యక్షులు జి.ఆనంద్, అధికారులు ప్యాక్స్ డవలప్మెంట్ అధికారులు ప్రవీణ్‌కుమార్ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మండల స్థాయి సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శనలు



సైన్స్ మేళాను ప్రారంభిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రమైన సోమల జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం మండలస్థాయి సైన్స్‌వైజ్ఞానిక ప్రదర్శన మేళాను ప్రధానోపాధ్యాయురాలు శివరత్నమ్మ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ మండలంలోని ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలు కలిపి మండలస్థాయిలో సోమల ఉన్నత పాఠశాల నందు సైన్స్ ప్రదర్శనలు నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు పలు రకాల సైన్స్ ప్రదర్శనలను స్వయంగా తయారు చేసుకుని వచ్చి ప్రదర్శించారని తెలిపారు. వీరిలో ఉత్తమమైన ప్రదర్శనాలను ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాల సిబ్బంది సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్‌లో జిల్లాకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక



గంగాధరనెల్లూరు: మండల కేంద్రమైన గంగాధర నెల్లూరు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్‌ఫెయిర్‌లో తూగుండ్రం విద్యార్థులు ఇద్దరు ప్రత్యేక ప్రతిభను చాటడంతో వారు జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైనట్లు హెడ్మాస్టర్ శరవణరెడ్డి తెలిపారు. దీంతో తూగుండ్రం హైస్కూల్‌కి చెందిన విద్యార్థులు పర్యావరణ హితపదార్థాలు, ఆరోగ్యం పరిశుభ్రత, సాఫ్ట్వేర్ యాప్స్, పర్యావరణ సమస్యలు - వాతావరణ మార్పులు, గణిత శాస్త్రనమూనాలుతో హైస్కూల్లో నిర్వహించిన మండలస్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శించారు. ఇందులో 7వతరగతి విద్యార్థిని ఎం.వర్షిత ప్రదర్శించిన పర్యావరణహిత పదార్థాలు, అలాగే బి.సురేష్ ప్రదర్శించిన గణిత నమూనాలకు మండలస్థాయిలో ప్రథమ బహుమతులు సాధించుకున్నారని ఇరువురిని జిల్లాస్థాయికి ఎంపిక చేసినట్లు హెచ్ఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్లు హరినాథ ఆచారి, కల్పన ,వెంకటరమణ, మాధవిలు పాల్గొన్నారు.

గర్భిణులకు రక్తపరీక్షలు తప్పనిసరి

ప్రజాశక్తి -పాలసముద్రం: మండల పరిధిలోని గర్భిణులు నెలనెలా క్రమం తప్పకుండా రక్తపరీక్షలు చేసుకున్న తర్వాతే వైద్యపరీక్షలు చేసుకోవాలని డాక్టర్ మోహన్‌కష్ణ తెలిపారు, బుధవారం పాలసముద్రం ఆరోగ్య ఉపకేంద్రంలో గర్భిణీలకు నిర్వహించే ఉచిత వైద్యపరీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు, గర్భిణులతో ఆయన మాట్లాడుతూ చిన్నారులకు వ్యాధినిరోధక టీకాలు తప్పకుండా వేయించాలన్నారు. గర్భిణులు ఎక్కువ శాతం ఐరన్, కాల్షియం విటమిన్స్ కలిగిన ఆకుకూరలు, పాలు, గుడ్లు వంటి పౌష్టికాహారాన్ని తీసుకుని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు చేసినట్లయితే మాతా శిశు మరణాలు తగ్గవచ్చునని తెలిపారు. అనంతరం గర్భిణులకు వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సూపర్వైజర్ సుశీల, మురళి, ఆశా కార్యకర్త పాల్గొన్నారు,



గర్భిణీలకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ మోహన్ కృష్ణ

మామిడి పంటకు సస్యరక్షణ తోనే అధిక దిగుబడి



రైతుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఉద్యాన శాఖ అధికారి

ప్రజాశక్తి- యాదమరి: మామిడి పంటపై సస్యరక్షణ చర్యలతోనే అధిక దిగుబడి సాధించవచ్చని జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూదన్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలపరిషత్ కార్యాలయం రైతులు, సచివాల అగ్రికల్చర్ అసిస్టెంట్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానశాఖ అధికారి మాట్లాడుతూ మామిడి పంటలో, పూత, పిందె దశల్లో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలపై వివరించారు. ప్రతిరైతు సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు చేపట్టినట్లయితే, అధిక దిగుబడి అందుతుందన్నారు. రైతుల సందేహాలకు సమాధానాలు తెలియజేశారు. ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహనా సదస్సు జరిగింది. కార్యక్రమంలో జిల్లా ఉద్యనశాఖాధికారి మధుసూదన్ రెడ్డి, శాస్త్రవేత్త బాలహుస్సేన్, హరికష్ణరెడ్డి, యాదమరి వ్యవసాయ అధికారి చరిత, ఏఈఓ గీత, సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

'ఆత్మ' ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి : మండలంలోని చప్పిడిపల్లి గ్రామంలో వైస్సార్ రైతు భరోసా కేంద్రంలో ఆత్మ (వ్యవసాయ సాంకేతిక సంస్థ)వారి ఆధ్వర్యంలో డిఆర్సీ (జిల్లా శిక్షణ కేంద్రం) సహాయ సంచాలకులు నాగపద్మిని అధ్యక్షతన రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నాగపద్మిని మాట్లాడుతూ కూరగాయలు, పండ్ల తోటలు, పూల తోటల సాగులో పాటించాల్సిన సస్యరక్షణ చర్యల గురించి వివరించడం జరిగిందన్నారు. రైతులు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించాలన్నారు. అధిక దిగుబడులను ఇచ్చే రకాలను నాటుకోవాలన్నారు. అలాగే విత్తనాలు, నారలు నాటే ముందు తప్పనిసరిగా విత్తనశుద్ధి చేయాలని తద్వారా వేరు కుళ్లు తెగులు నివరించుకోవచ్చు అని అన్నారు. ఉద్యానశాఖ అధికారి లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ పండ్ల తోటలు కూరగాయలు, పూలతోటల నారలు కావలసిన రైతులు కుప్పంలోని (సిఓఈ) సెంటర్ ఆఫ్ ఎక్సలన్స్‌లో 90శాతం రాయితీతో అంటుకట్టిన నారలను పొందవచ్చునని తెలిపారు. దీనికి రైతు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్, బ్యాంక్ ఖాతా నకలును సమర్పించి ప్రభుత్వ రాయితీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల వ్యవసాయ అధికారి మునికష్ణ, సర్పంచ్ విజయ, ఉద్యాన సహాయకుడు రాజు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: బుధవారం జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలోని గిరింపేటలో మెప్మా, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సపోర్ట్ సంస్థ నిర్వహిస్తున్న క్రిస్మస్ పండుగ సందర్భంగా 50మంది నిరాశ్రయులకు ఈఎంసి ఫౌండేషన్, ఆత్మకూరు, నెల్లూరు జిల్లా వారి సౌజన్యంతో దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రఘుపతి రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి మాట్లాడుతూ నిరాశ్రయులకు సహకారం అందించిన ఈఎంసి ఫౌండేషన్ వారు చేస్తున్న సేవలను అభినందించారు. అలాగే ప్రత్యేకఅతిథిగా విచ్చేసిన అడ్వకేట్ స్వప్న మాట్లాడుతూ నిరాశ్రయులను ఆదుకున్నప్పుడే నిజమైన క్రిస్మస్ అని అన్నారు. సపోర్ట్ సంస్థ నిర్వాహకులు జోసఫ్ రాజు మాట్లాడుతూ ఈఎంసి ఫౌండేషన్ సేవలు జిల్లాలోనే కాక ఆంధ్రప్రదేశ్‌లోని పేదవారందరికీ దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. వసతిగహ సిబ్బంది, ప్రమీల, కుసుమాబాయి, శ్రీనివాస, ఇంద్రాణి పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న న్యాయవాది స్వప్న

క్రైం న్యూస్

బాలికపై యువకుడి అత్యాచారం

- గర్భం దాల్చిన బాలిక- పోలీసులకు తల్లిదండ్రుల ఫిర్యాదు
- ఫోక్సో చట్టం కింద కేసు నమోదు

ప్రజాశక్తి- సోమల: మండలంలోని నంజంపేట గ్రామానికి చెందిన 14సంవత్సరాల బాలికపై పొదలగుంటపల్లి పంచాయతీకి చెందిన రాజేష్ (22) అనే యువకుడు అత్యాచారం చేయడంతో బాలిక గర్భం దాల్చింది. విషయం బాలిక తల్లిదండ్రులకు తెలియడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నిందితుడిపై ఫాక్సోచట్టం కింద కేసు నమోదు చేసినట్టు ఎస్సై లక్ష్మీకాంత్ తెలిపారు. మాయ మాటలు చెప్పి బాలికను లొంగదీసుకుని పలుమార్లు అత్యాచారం చేసి తీరా గర్భం దాల్చడంతో పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడని, పెళ్లి చేసుకోమని బాలిక తల్లిదండ్రులు నిలదీయగా వారిని నానా మాటలతో దుర్భాషలాడాడని ఫిర్యాదులో పేర్కొన్నట్టు ఎస్సై తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి- కార్వేటినగరం: టాటా ఏసీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రం సమీపంలోని చిత్తూరు - పుత్తూరు జాతీయ రహదారిపై బంగారమ్మ ఆలయం వద్ద బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని అన్నూరు గ్రామానికి చెందిన సూరారెడ్డి కుమారుడు రఘురామరెడ్డి(66) బ్యాంకు పనిమీదుగా కార్వేటినగరం వచ్చారు. అయితే బ్యాంకులో పని ముగించుకున్న ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి బయలుదేరి వెళ్లుతుండగా చిత్తూరు- పుత్తూరు జాతీయ రహదారిపై బంగారమ్మ ఆలయం సమీపంలో ఎదురుగా వస్తున్న టాటా ఏసీ వాహనం వేగంగా వచ్చి ఢీకొంది. దీంతో ద్విచక్రవాహనంతో పాటు 10 అడుగుల దూరం వరకు రోడ్డుపై లాక్కెళ్లడంతో అతని కుడికాలు నుజ్జునుజ్జు అయ్యింది. స్థానికులు 108 వాహనానికి సమాచారం అందించారు. 108 వాహనం అందుబాటులో లేకపోవడంతో నారాయణవనం ప్రాథమిక ఆర్యోకేంద్రం నుంచి వచ్చిన 108 వాహనం కార్వేటినగరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించింది. అయితే చికిత్స పొందుతూ మతిచెందాడు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు రోదించడంతో ఆస్పత్రి ఆవరణంలో సోఖసంద్రంగా మారింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు టాటా ఏసీనీ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనను సద్వినియోగం చేసుకోండి

జెవివి ఉపాధ్యక్షులు అరుణ్ శివప్రసాద్

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: గణిత వైజ్ఞానిక ప్రదర్శనను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జనవిజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు అరుణ్ శివప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని మంగళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ మ్యాథ్స్ ఫోరం, జన విజ్ఞాన వేదిక అగస్త్య ఫౌండేషన్- కుప్పం వారిచే గణిత మరియు సైన్స్ విజ్ఞాన ప్రదర్శన చేయడం జరుగుతుందన్నారు. అగస్త్య ఫౌండేషన్ వారు మంగళపల్లి ఉన్నత పాఠశాలకు గత రెండు రోజులు గణితంపై 35 అంశాలు సైన్స్ 30అంశాలపై ప్రయోగాలు ఆర్ట్స్ కలలకు సంబంధించి పది అంశాలపై ప్రదర్శన జరుగుతాయని తెలిపారు. జాతీయ గణిత దినోత్సవ సందర్భంగా వైజ్ఞానిక ప్రదర్శనను కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులు సందర్శించి విజ్ఞానవంతులు కావాలన్నారు. మరింత పూర్తి సమాచారం కోసం 9059593071 నెంబర్ను సంప్రదించాలన్నారు.

చెట్లను పెంచుదాం..

పర్యావరణాన్ని రక్షించుకుందాం : డిఎఫ్ఓ

ప్రజాశక్తి- పలమనేరు: చెట్లను పెంచి పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డిఎఫ్ఓ చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని శ్రీవాణి జూనియర్ కళాశాలలో జగనన్న పచ్చతోరణం కార్యక్రమం అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే వెంకటే గౌడ, డిఎఫ్ఓ చైతన్య కుమార్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు హాజరై ప్రసంగించారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, పర్యావరణాన్ని పరిరక్షించుకోవటానికి విరివిగా చెట్లను నాటి పచ్చదనాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు మొక్కలను నాటడం వలన కాలుష్యాన్ని నివారించి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో సుమారు 1500 పండ్ల మొక్కలను విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కష్ణమూర్తి రెడ్డి, అటవీ శాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఫ్యామిలీ ఫిజీషియన్'ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి- యాదమరి: ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యాదమరి వైద్యాధికారిని డాక్టర్ జ్యోతి, కమ్యూనిటీ హెల్త్‌ఆఫీసర్ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మోర్దానపల్లి గ్రామంలో బుధవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ వైద్యసేవలు ప్రజలకు అందించారు. ప్రతినెలా మూడవ బుధవారం మీ గ్రామానికి వైద్యులు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వచ్చి చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా 67రకాల మందులను ప్రజలకు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మేల్ హెల్త్ అసిస్టెంట్ సురేంద్రనాథ్ రెడ్డి, ఎంఎల్‌హెచ్‌పిలు విష్ణుప్రియ, దుర్గాప్రసన్న, మహిళా ఆరోగ్య కార్యకర్త విమల, ఆశాకార్యకర్త లు అనసూయ, మునిలక్ష్మి, 104 సిబ్బంది శిరీష పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

పోలీస్ స్టేషన్‌లో వాహనాలు వేలం

ప్రజాశక్తి- యాదమరి: యాదమరి పోలీస్‌స్టేషన్‌లో అక్రమ మద్యం, నాటు సారాయి కేసులలో పట్టుబడిన వాహనాలు వేలం నిర్వహిస్తామని యాదమరి ఎస్సై సుమన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. యాదమరి పోలీస్ స్టేషన్‌లో రెండు హీరో హోండా స్ప్లెండర్, టాటా ఇండిగో కారు, మోటారు సైకిళ్ళు, టాటా ఏసీ ఒక వాహనంను యాదమరి పోలీస్‌స్టేషన్ ఆవరణలో బహిరంగ వేలంను 22వ తేదీ సాయంత్రం 4 గంటలకు పోలీస్‌స్టేషన్ ఆవరణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున సదరు వేలంపాటలో ఆసక్తి కలిగిన వారు నిబంధనల అనుగుణంగా పాల్గొని పై వాహనాలను వేలంపాటలో కొనుగోలు చేయవచ్చని తెలిపారు.

నేడు గడపగడపకు మన ప్రభుత్వం

గంగవరం: మండలంలోని కీలపట్ల పంచాయతీలు గురువారం గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే వెంకటయ్య గౌడ్ పలు అభివద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేయనున్నారనిమండల కన్వీనర్ మోహన్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో గడపగడపకు తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి మండలంలో పర్యటిస్తున్నారని, ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

డీడీవో పనితీరు భేష్

వెదురుకుప్పం: మండలంలోని బ్రాహ్మణపల్లె గ్రామసచివాలయ పనితీరు, రికార్డుల నిర్వహణ భేష్ అంటూ డీడీవో ధనలక్ష్మికి బుధవారం డీపీవో లక్ష్మి కితాబు ఇచ్చారు. మండలంలోని కొమరగుంట, బ్రహ్మణపల్లె పంచాయతీలను ఆమె సందర్శించారు. ఈ క్రమంలో బ్రాహ్మణపల్లి పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. రికార్డులన్నీ సక్రమంగా శుభ్రంగా ఉన్నాయని ఆ పంచాయతీ డీడీవో ధనలక్ష్మి అభినందించారు.

ఘనంగా ముగిసిన గంగమ్మ జాతర

భక్తులను ఆకట్టుకున్న వేషగాళ్లు



కార్వేటినగరం: కార్వేటినగరం సంస్థానాదీశులు కాలంనాటి నుంచి ప్రతి ఏడాది గంగమ్మ జాతరను డిసెంబరులోని కార్తీకమాసంలో ఆనవాయితీ ప్రకారం నిర్వహిస్తారు. జాతర సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని బుధవారం వేకువ జామున 2గంటలకు ఆలయం వద్ద నుంచి నగరంలోని నాలుగు రాళ్లవరకు మేళతాళాలు, ప్రత్యేక వాయిద్యాల నడుమ ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు మహిళలు అమ్మవారివెంట వేలాది సంఖ్యలో వెయ్యి కళ్లల దుత్తలను మోసి మొక్కులను తీర్చుకున్నారు, అలాగే యువత బండ వేషం, రాక్షసవేషం, గరగటం, మహాశక్తి వేషకాలతో పలువురుని ఆకట్టుకున్నారు. జాతరను తిలకించడానికి మండలంలో నుండే కాకుండా తమిళనాడు, కర్నాటక నుండి భక్తులు అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. సాయంత్రం అమ్మవారిని మేళతాళాలతో బాణా సంచలు పేలుస్తూ నగరం నుండి కోట చెరువులో నిమజ్జనం చేశారు. జాతరలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎస్ఐలు దస్తగిరి, పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కె.ప్రసాద్, ఉపాధ్యాక్షులు రంగనాథ మొదలి, కార్యదర్శి చంద్రశేఖర పిళ పాల్గొన్నారు.

లీఫ్ ప్రార్థనా మందిరం ప్రారంభం

చిత్తూరుఅర్బన్: స్థానిక ఎంజిఆర్ వీధిలో నిర్మించిన లీఫ్ ప్రార్థనా మందిరాన్ని కేజిఎఫ్‌కు చెందిన పాస్టర్ పీటర్ ఫ్రాన్సిస్ కె.ఉషాభాస్కర్ బుధవారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో హేమచంద్ర, స్వామివేలు, శ్రీనివాసులు, చర్చి సభ్యులు పాల్గొన్నారు.

డికె బద్రినారాయణకు జన్మదిన శుభాకాంక్షలు

చిత్తూరుఅర్బన్: ప్రముఖ వ్యాపారవేత్త, రాజకీయ నాయకులు, కరెస్పాండెంట్ ఆర్‌కె విద్యాలయ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల, సీతమ్స్ ఇంజనీరిగ్ కళాశాల డికే.బద్రినారాయణ పుట్టిన రోజును బుధవారం బివిరెడ్డి కాలనీలోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. బలిజ సంఘం నాయకులు, ఐటీ ఎంప్లాయిస్ బెంగుళూరు, వైసిపి, తెలుగుదేశం, జనసేన నాయకులు కేక్‌కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బద్రినారాయణను సన్మానించారు.

నారా బ్రహ్మణి జన్మదిన వేడుకలు

వెదురుకుప్పం: మండలంలోని పాతగుంటలో జిల్లా పార్లమెంట్ యువత ఉపాధ్యక్షులు చంద్రబాబురెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నారా బ్రాహ్మణి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ పార్టీ ప్రెసిడెంట్ మోహన మురళి, పార్టీ ప్రెసిడెంట్ లోకనాధరెడ్డి కేకు కట్ చేసి అనంతరం అందరికీ స్వీట్లు పంచిపెట్టారు. ప్రధాన కార్యదర్శి నరసింహా యాదవ్, ఎస్సీసెల్ అధ్యక్షులు వరప్రసాద్, ఎస్సీ సెల్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు బియ్యం రవి, మాజీ ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, బిసి నాయకులు తిమ్మరాజులు, మునికిష్టారెడ్డి, శివప్రసాద్ నాయుడు, వేంకటాద్రి నాయుడు పాల్గొన్నారు.

నేడు ట్యాబ్‌లు పంపిణీ : ఎంఈఓ

బంగారు పాల్యం: మండలంలోని ప్రభుత్వ, ఏడేడ్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బైజ్యూస్ యాప్ కలిగిన ట్యాబులను పంపిణీ చేపడుతున్నట్టు మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈఓ మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం పూతలపట్టు నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు 652 ట్యాబులను పంపిణీ చేపడుతున్నట్టు ఆయన తెలిపారు.

కార్వేటినగరం: ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి విద్యార్థులకు అందించే ట్యాబ్లను గురువారం అందించడం జరుగుతుందని మండల పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ స్థానిక ఆర్కేఎస్సార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో 3గంటలకు ట్యాబ్‌ల పంపిణీకి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి ముఖ్యఅతిధిగా హాజరై విద్యార్థులకు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు.